క్లుప్తంగా

పార్కురోడ్డు ప్రభుత్వ పాఠశాల వద్ద ఉద్రిక్తత

నరసాపురం: సరిగా చదవడంలేదని, పరీక్షలో మార్కులు తక్కువగా వచ్చాయంటూ పట్టణంలోని పార్కురోడ్డు ప్రభుత్వ హైస్కూల్‌లో ఉపాధ్యాయురాలు రామలక్ష్మి 8వ తరగతి విద్యార్థిని ప్రశాంతిని చెంపపై కొట్టడంతో ఆమె స్పృహ తప్పి పడిపోయింది. ఈ నేపథ్యంలో విద్యార్థిని తల్లితండ్రులు వచ్చి స్కూల్ వద్ద ఆందోళన చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. బుధవారం ఉదయం స్కూల్ ప్రారంభం కాగానే టీచర్ రామలక్ష్మి విద్యార్థిప్రశాంతిని పిలిచి మందలించే క్రమంలో విచక్షణ కోల్పోయి చెంపపై కొట్టారు. దీంతో ప్రశాంతి స్పృహతప్పి పడిపోవడంతో పక్కనే ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. చివరకు ప్రశాంతి ఆసుపత్రిలో కోలుకున్న తర్వాత ఉపాధ్యాయురాలు విద్యార్థి తల్లి తండ్రులకు క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

పంచాయతీ సమావేశం రసాభాస

పెనుగొండ: పెనుగొండ పంచాయతీ పాలకవర్గ సాధారణ సమావేశం రసాభాసగా మారింది. పాలకవర్గ సమావేశం బుధవారం పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామలాసోని అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో తొలుత ఉప సర్పంచ్ ఆకొెట్టి వరలక్ష్మీ అధ్యక్షతన జరిగిన గత సమావేశంపై వాగ్వివాదం జరిగింది. ఇరువర్గాల మధ్య వాడీవేడిగా తీవ్ర ఆరోపణలు చేసుకోవడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. సర్పంచ్ తీవ్ర దుర్భాషలాడారంటూ ఉప సర్పంచ్ ఆకొెట్టి వరలక్ష్మీ ఆరోపించారు. అంతేగాకుండా, బయటికి దౌర్జన్యంగా పంపించి వేశారని దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

గ్రామీణ ఆటలపై మక్కువ అవసరం


ముత్యాలపల్లిలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బాపూజి


మొగల్తూరు: యువత గ్రామీణ ఆటల పట్ల మక్కువ పెంచుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజి సూచించారు. జగనన్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం ముత్యాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రార్బంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహితుల్లా మెలిగి పోటీలకు వన్నె తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వన్నె కుల కార్పొరేషన్ డైరెక్టర్ బందన పూర్ణ చంద్రరావు, బీజేపీ జాతీయ నాయకులు పురిగళ్ల రఘురామ్, వైఎస్సార్ సీపీ నాయకులు కొల్లాటి రామారావు, కర్రి వీరాస్వామి, రేవు రాంబాబు, దొంగ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

నెలమూరులో పొలంబడి


నెలమూరులో రైతులకు అవగాహన కల్పిస్తున్న జయదుర్గా మాధురి

పెనుమంట్ర: మానవులపై పురుగుమందుల విష ప్రభావం ఏ విధంగా ఉంటుందో అనే విషయంపై మండల వ్యవసాయశాఖ అధికారి ఎం జయదుర్గా మాధురి రైతులకు అవగాహన కల్పించారు. పెనుమంట్ర మండలం నెలమూరు గ్రామంలో బుధవారం వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ పొలంబడి కార్యాచరణ రూపొందించారు. 14 వారాలు పాటు జరిగే ఈ పొలంబడి కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, తదనుగుణంగా రైతులు వరిసాగులో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ముచ్చర్లపాటి వెంకటపతిరాజు, ఏఈఓ ఎం సత్యనారాయణ, దుర్గా భవానీ పాల్గొన్నారు.

ఏఎస్ఎన్ఎం కళాశాలలో ప్రెషర్స్ డే వేడుకలు


ప్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న విద్యా కమిషనరేట్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ అనూరాధ

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల విద్యా కమిషనరేట్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, అంకితభావంతో విద్యను అభ్యసించాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి రాజరాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు, డాక్టర్ బి.సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు


ఆచంట వేమవరంలో గడపగడపకూ మన ప్రభుత్వంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: రాష్ట్రంలో ప్రతి ప్రాంతం అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం ఆచంట మండలం ఆచంట వేమవరంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని సంక్షేమలబ్ధిని లబ్ధిదారులకు వివరించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒకే ప్రాంతంలో అభివృద్ధిని కేంద్రీకరించకుండా, రాష్ట్రమంతా విస్తరించి ప్రతీ ప్రాంతం అభివృద్ధి చెందితే ప్రజలు భవిష్యత్తులో ఇబ్బందులు పడరన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. సంక్షేమానికి పెద్దపీట వేసి పేదలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. చంద్రబాబు, ఇతర నాయకులు చేస్తున్న దుష్ప్రచారం నమ్మవద్దన్నారు. వారిని నమ్మితే మోసపోవడం ఖాయమన్నారు. మూడున్నర సంవత్సరాలల్లో పేదలకు సీఎం జగన్ అండగా నిలవడం వల్లే ప్రతీ గడపకూ వెళ్లి వారికి అందించిన సంక్షేమాన్ని వివరిస్తున్నామని తెలిపారు. ప్రజలు అందరూ సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించి మరింత సంక్షేమాన్ని పొందాలని కోరారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఆచంట వేమవరం సర్పంచ్ జక్కంశెట్టి చంటి, సొసైటీ అధ్యక్షుడు వీరా వీరభద్రం, వీవర్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అందే నాగ బసవన్న, ఉప సర్పంచ్ కొండేటి సురేష్ బాబు, పార్టీ నాయకులు మొల్లేటి రామకృష్ణ, కొవ్వుల సురేష్, కట్టా సత్యవతి, వైట్ల రాంబాబు, కొడమంచిలి రాజు, రుద్రాక్షల సత్యనారాయణ, గెద్దాడ వరలక్ష్మీ, చదలవాడ సామ్యూల్, సదమళ్ల తాతాబ్బాయి, బళ్లారి సాగేశ్వరరావు, వేమవరపు గంగులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన

జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్


వద్దిపర్రులో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

పోడూరు: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, రాష్ట్రంలో సంక్షేమ పాలన యథావిధిగా కొనసాగుతుందని జెడ్పీ చైర్మన్, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ అన్నారు. పోడూరు మండలం వద్దిపర్రులో బుధవారం ఆయన ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి జెడ్పీచైర్మన్ శ్రీనివాస్ ఇంటింటికీ పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అవ్వతాతలను, మహిళలను, రైతులను ఆయన ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, రైతు భరోసా, జగనన్న విద్యాదీవెన, సున్నావడ్డీ తదితర పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి 3 ఏళ్లలో ఎంత లబ్ధి చేకూరిందో లబ్ధిదారులకు క్షుణ్ణంగా వివరించారు. గ్రామంలో పలువురు రోడ్లు, డ్రైనేజీలు, కుళాయినీరు, విద్యుత్ సమస్యలను జెడ్పీచైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

వద్దిపర్రు గ్రామంలో ఎత్తిపోతల రోడ్డు, చింతలగరువులో సీసీ డ్రెయినేజీ నిర్మాణానికి జెడ్పీ చైర్మన్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. జెడ్పీనిధులు రూ.20 లక్షల వ్యయంతో ఆయా పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీఫ్లోర్ లీడర్ గుంటూరి పెద్దిరాజు, పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, వైస్ ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, మండల ఇన్‌చార్జి కలిదిండి గణపతిరాజు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, సర్పంచ్ వడ్లపాటి రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు విప్పర్తి శారద, వడ్లపాటి ఆనందరాజు, ఏఎంసీ డైరెక్టర్ వడ్లపాటి సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు మామిడిశెట్టి నారాయణమూర్తి, మామిడిశెట్టి భద్రయ్య, వడ్లపాటి సుధాకర్, కుక్కల వెంకటేశ్వరరావు, మామిడిశెట్టి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కూడారై ఉత్సవాలు


రాజగోపాలస్వామి ఆలయంలో కూడారై ఉత్సవాలు చేస్తున్న దృశ్యం


నరసింహస్వామి అలంకరణలో ఉన్న స్వామివారికి కూడారై ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మొగల్తూరు: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని స్థానిక రుక్మిణీ సత్యభామా సమేత రాజగోపాలస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 27వ పాశురాన్ని పఠించి 108 కళశాలతో కూడారై ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు సుదర్శనం లక్ష్మీ నరసింహాచార్యులు, రమేష్, రామకుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని అందించారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: స్థానిక శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి (చినగోపురం) ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా బుధవారం స్వామివారిని నరసింహ స్వామి అలంకరణలో తీర్చిదిద్దారు. శ్రీకృష్ణుడికి ఇష్టమైన నేతి పాయసం, వెన్నను ఆండాళ్ అమ్మవారు 108 గంగాళాలతో పేర్చినట్లుగా ఆలయంలో స్వామివారికి 108 కలశాలతో కూడారై ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ గాదె వెంకన్న, ఈవో పీటీ గోవిందరావు పాల్గొన్నారు.

గుంపర్రులో ధనుర్మాస పూజలు

యలమంచిలి: గుంపర్రు గ్రామంలోని శ్రీభూసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ అర్చకులు ఖండవల్లి సీతారామభార్గవ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, తులసి పూజ, కుంకుమ పూజ, విష్ణు సహస్ర నామ పారాయణ, గోవింద నామాల పారాయణ చేస్తున్నారు. ధనుర్మాస పూజలు ఈ నెల 14న నిర్వహించే గోదాదేవి కల్యాణంతో ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు చెప్పారు.

సంక్షేమ పథకాలపై అవగాహన అవసరం

చీఫ్ విప్ ప్రసాదరాజు


మొగల్తూరులో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

మొగల్తూరు: సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగింపు సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో తాను గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కొంత మంది సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లకు ప్రభుత్వ పథకాలపై అవగాహన లేని విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. మరోసారి సచివాలయాల వారీగా తాను పర్యటిస్తానని, అప్పటికి పథకాలపై అవగాహన కల్పించుకోవాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. నియోజకవర్గంలో 1750 సమస్యలు తన దృష్టికి వస్తే సుమారు 1350 సమస్యలు పరిష్కరించామని మిగిలిన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. గడపగడపకు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో రూ.222 కోట్లతో రహదారులు, డ్రెయినేజీ, శ్మశానాల అభివృద్ధికి ఖర్చు చేశామన్నారు. మొగల్తూరు మండలంలోని 21 సచివాలయ పరిధిలో రూ.11.80 కోట్లు ఖర్చు చేశామన్నారు. ముఖ్యంగా తాగునీరు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డుల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటి స్థలాల అందించినా లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టకపోతే ముందుగా వారికి నోటీసులిచ్చి ఇళ్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్న వారికి పంపిణీ చేయాలన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా రూ.18.50 కోట్లు ఖర్చు చేశామని, రాబోయే వేసవిలో తాగు నీటి ఎద్దడి లేకుండా కాళీపట్నం, కేపీ పాలెం, మొగల్తూరు ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో నింపేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి సూచించారు. గ్రామాల్లో శ్మశానాల అభివృద్ధికి రూ.14 కోట్లు నిధులు మంజూరు చేశామని, ప్రతి గ్రామంలోని శ్మశానాలకు స్థలాలు కేటాయించాలని రెవెన్యూ అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ అందే సూర్యావతి భుజంగరావు, వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కవురు సీతామహలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజి, సొసైటీ చైర్మన్ మోటుపల్లి రాంభాస్కరరావు, తహసీల్దార్ జి.అనిత కుమారి, ఎంపీడీవో ఆర్‌సీ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాల అందజేత

పాలకొల్లు అర్బన్: వలంటీర్లు సేవా భావంతో పని చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మండలంలో పలు గ్రామాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టులకు ఎంపికైన వారికి బుధవారం శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్లు, సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజల ముంగిట్లోకి పథకాలను చేరువ చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎం.మైఖేల్ రాజు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌లాల్‌రాజు సేవలు అభినందనీయం

పెనుగొండ: మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతున్న ఫ్యాప్టో చైర్మన్ భూపతిరాజు జవహర్‌లాల్ రాజు సేవలు అభినందనీయమని ఎస్టీయూ అసోషియేట్ రాష్ట్ర అధ్యక్షుడు గుత్తుల శ్రీనివాస్ అన్నారు. ఫ్యాప్టో చైర్మన్‌గా ఎన్నికైన భూపతిరాజు జవహర్‌లాల్ రాజును పెనుగొండ ఎస్వీకేపీ కళాశాల సెమినార్ హాల్‌లో బుధవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టి.రాజారావు, పి.జనార్ధన స్వామి, ఎం.శ్రీనివాస్, ఎస్.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

పెనుమంట్ర: స్వామివివేకానంద బోధనలు సకలమానవాళికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని విద్యార్థులు, ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని డీఎన్నార్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.చంద్రప్రసాద్ అన్నారు. వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకుని మార్టేరులోని శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో తొలుత 300 మంది విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. చిర్ల సూర్యనారాయణరెడ్డి, గోకవరపు రామకృష్ణ, వి.ప్రకాష్ రావు, ఎంపీ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

జూద క్రీడలు ఆడితే పోలీసు కేసులు


శివదేవునిచిక్కాలలో మాట్లాడుతున్న రూరల్ ఎస్సై కె శ్రీనివాస్


మేడపాడులో కోడి పందేలకు వెళ్లొద్దని ప్రజలను హెచ్చరిస్తున్న అధికారులు

పాలకొల్లు అర్బన్: సంక్రాంతి పండుగ పేరుతో కోడిపందేలు, గుండాట, ఇతర జూద క్రీడలు ఆడి పోలీసు కేసులకు గురికావద్దని రూరల్ ఎస్సై కె.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని శివదేవునిచిక్కాల గ్రామ సచివాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సాంప్రదాయ ముసుగులో యువత చెడు వ్యసనావైపు దృష్టి మళ్లకూడదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దిడ్ల మణివజ్రం, పంచాయతీ కార్యదర్శి కేకే విశ్వనాథం, వీఆర్వో ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు.

గుండాట బోర్డులు తయారీదారుల అరెస్ట్...

లంకలకోడేరులో గుండాట బోర్డులు తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. వీరిని బైండోవర్ చేసి తహసిల్దార్ జి.మమ్మి ఎదుట హాజరుపరచినట్లు ఎస్సై తెలిపారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: సాంప్రదాయం పేరుతో సంక్రాంతిని పురస్కరించుకుని కోడిపందాలు జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే సహించేది లేదని నరసాపురం తహసీల్దార్ ఎస్ ఎం ఫాజిల్ అన్నారు. బుధవారం నరసాపురం రూరల్ ఎస్సై ప్రియకుమార్ తో కలసి లక్ష్మణేశ్వరం సచివాలయ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో సర్పంచ్ తిరుమాని వెంకటరాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృపారాజు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: కోడి పందేలు వేయడమే కాదు, పందాలు వేసే ప్రదేశానికి వెళ్లి చూడడం కూడా నేరమేనని తహసీల్దార్ లక్కు నరసింహారావు ప్రజలను హెచ్చరించారు. మేడపాడు సెంటర్‌లో ఎస్సై జాజుల విజయ్ నాగ ప్రసాద్‌తో కలిసి బుధవారం ఆయన సంక్రాంతి పేరు చెప్పి జూదాలు వేసే ప్రదేశాలకు వెళ్లవద్దని ప్రజలకు హితవు పలికారు. అనంతరం స్థానిక సచివాలయంలో గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై జేఎస్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ ఒక్కసారి కోడి పందాల కేసులో అరెస్టయితే ప్రతి ఏడాది వారిని బైండోవర్ చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మన్నే మాధురి, వీఆర్వో గెద్దం సత్యనారాయణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పెనుగొండ: గడపగడపకూ మన ప్రభుత్వంలో వచ్చిన సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ తెలిపారు. బుధవారం కొడమంచిలి రైతు కమ్యూనిటి భవనంలో ఫిర్యాదుదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి షేక్ హినాభాను, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్లు రాజ్‌కమల్, డానియేలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు


సచివాలయ సిబ్బందికి మొక్కలు పంచుతున్న ఎస్సై ముత్యాలరావు


దిగమర్రు జడ్పీ హైస్కూల్‌లో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందిస్తున్న సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్


నరసాపురంలో సంక్రాంతి సంబరాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ

పాలకొల్లు సెంట్రల్: సచివాలయంలో సంక్రాంతి సంబరాలు చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక 1,2,3 సచివాలయాలకు చెందిన ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీలు సంక్రాంతి సందర్భంగా సచివాలయంలో టెన్నిస్, బాడ్మింటన్, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై ఎస్.ముత్యాలరావు మాట్లాడుతూ ముఖ్యంగా యువత పండగ పేరు చెప్పి జూద క్రీడలవైపు వెళ్లకుండా సాంప్రదాయ క్రీడలపై మక్కువ చూపించేలా సందేశం ఇవ్వడానికే సచివాలయాల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించామన్నారు. అనంతరం భోగి మంటలు వెలిగించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీలు మౌనిష, శ్రీదేవి, ఏఎస్సై ఏసుబాబు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు ఆదిత్య స్కూల్‌లో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి భోగి మంట వేశారు. ఆదిత్య స్కూల్ డైరెక్టర్ ఎస్‌వీ రాఘవరెడ్డి సంబరాలు ఉత్సాహంగా చేశారు.

దిగమర్రు జెడ్పీ హైస్కూల్లో

హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో సంక్రాంతి ప్రధానమైనదని, భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్ అన్నారు. మండలంలోని దిగమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు ముగ్గులు పోటీలు నిర్వహించారు. విజేతలకు సర్పంచ్ నగేష్ కరుణాకర్ బహుమతులు అందజేసిశారు. హెచ్ఎం షేక్ పీర్ సాహెబ్, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పాలపర్తి చంద్రశేఖర్, పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం: పట్టణంలో పలు ప్రాంతాల్లో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. బుధవారం పట్టణంలోని శ్రీగౌతమి కళాశాల సంస్థ మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్ గ్రౌండ్ వద్ద ఘనంగా నిర్వహించింది. భోగి మంటలు, గంగిరెద్దుల కోటాటం, ముగ్గులు, గొబ్బెమ్మలు, బుట్టబొమ్మల హడావిడి, రామదాసుల కీర్తనలు వంటి ఆకర్షణలతో ముందుగానే సంక్రాంతి పండుగను తెచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ భోగిమంటలు వెలిగించి సంబరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చినిమిల్లి దుర్గాప్రసాద్, సూపరింటెండెంట్ ఎండీ ఘఫార్‌ఖాన్ పాల్గొన్నారు.

ఎల్బీచర్ల హైస్కూల్లో

నరసాపురం రూరల్: మండలంలోని ఎల్బీచర్ల హైస్కూల్‌లో బుధవారం వాసవీ, వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా క్లబ్ అధ్యక్షులు శిరం నాగేశ్వరరావు పాల్గొని సంక్రాంతి విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో కోట్ల వెంకట సత్యనారాయణ, రవి కుమార్, కోట్ల సుధాకర్, కంచర్ల సోని, పువ్వాడ సేటు, వంకాయల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.